# బడదీదీ

లంఖణాల్లో మనుగుడుపులని ఒకసామెత వున్నది, అలాగా మా అమ్మ నాడెలివరీ అయాక ఇరవై ఒకటోరోజున, నూతన శిశవుకి నామకరణం చేయించాలని యేర్పాట్లుచేసింది, లంఖణాలని యెందుకన్నానంటే, నేను మా అమ్మకి శ్రమ తగ్గిద్దామనీ, నాఖర్చులు తగ్గిద్దామనీ, లేబర్ మొదలుపెట్టగానే మిషనరీస్, ప్రైవేట్ హాస్పటల్లో చేరాను నార్మల్ డెలివరీకి తక్కువ ఛార్జ్ చేస్తారు. నాసంగతీ, పుట్టిన బిడ్డసంగతీ, మందూ మాకూ, తలదువ్వటం, పక్కమార్చం పిల్లకు నీళ్లు పోయటం టెంపరేచర్ చూడటం నర్సెస్ చూస్తారు. ఆరవరోజువరకు బెడ్ మీదినించి లేవనివ్వరు. మూడవరోజున పచ్చంతినాలి, అరోజు నించీ, మాఅమ్మ వండితేవాలి పచ్చం ఒక్కపూటే రాత్రికిపాలూ కాఫీ నయిస్తే బ్రెడ్.

పదిన్నరకల్లా హాస్పటల్‌గేట్ వాచ్‌మన్ మూసేస్తాడు. తాళం వేస్తాడు. రానీయడు, అదిరూల్ గేట్‌గీపర్ ప్రమాద వశత్తూ ఒక చెయ్యి కోల్పోయాడు మిషనీ రీస్ నయంచేశారు, జాబ్‌యిచ్చారు. మతంపుచ్చుకున్నాడు మణికట్టువరకు వుంటుంది చేయి ఇంకా కృత్రిమ అంగం పెట్టలేదు వాడికి,

పదిన్నర దాటాక భోజనం పట్టుకొచ్చేది మా అమ్మ దీనాలాపాలాడ, కన్నీళ్లుకార్చి, విలవిలలాడి మొత్తం మీద గేటు తాళం తీయించి లోపలికి వస్తుంది. అప్పటికి పదకొండు దాటుతుంది. ఆకలై యేడుస్తున్న బిడ్డయేడుపు వినపడుతునే వుంటుంది. అన్నం తినాలి.ఫీడింగ్ చేయించటానికి నర్స్ బిడ్డని తెస్తుంది యెదురుచూస్తు వుండేదాన్ని చారూ అన్నం, కార

పొప్పడి, బీరకాయయిగురు పాతచింతకాయ పచ్చడి లేదాపాత నిమ్మపూరగాయ అన్నీ తేలేకపోతే చారూ అన్నం, ధనియాలపొడి అవితేవటానికింత ఆలస్యం రాత్రికికాఫీతెస్తేచాలు. ఇలా వారమే, అదీ చేయలేకపోతున్నది పిల్లయేడుపు వినలేక కళ్లు తడి అవుతై.

అనాడు ఆకలిమీద యేమితెచ్చిందో చూడకుండాతినేశా. దోసకాయ పెసరపప్పువండి తెచ్చింది చేయలేక పోతే బ్రెడ్‌తే వచ్చు ఆఆలోచనా రాదా? ఆపప్పు బిరుసన్నం అరగక సివియర్ డయేరియా యెటాక్ అయింది యాష్కలర్ మోషన్స్. తెలివి తప్పుతున్నది మోజెస్ అనే సూపరింటెండెంట్. హెడ్‌నర్సు మిసెస్‌జాన్ సమయానికి సరైన శద్రతలు తీసుకున్నారు? పిల్లకిగ్లూకోజ్ నీళ్లు తాగించారు యెలాగైతేనేం పదకొండో నాడు యింటికి రాగలిగాను,

ఇంటినిండా చుట్టాలు పుణ్యావచనం చేయించాలని హంగ్గా మాచేశారు. ఖర్చులు నావే ఖబుర్లు చెప్తూ చల్లగా చెప్పారు, నా భర్తగారు, నక్సల్సును టెర్రరిస్ట్సును, పీపుల్స్ వార్‌గ్రూపు వారినీ దాస్తూకాపాడుతున్నాడనే నేరం కింద. అరెస్టయినారుట యెక్కడుంచారో తెలియదుట తండ్రివేపువారి దగ్గరున్నాడూ మా అబ్బాయి తండ్రికనపడక వాళ్లు పెట్టే హింసపడలేక యీ వచ్చినచుట్టాలతో మాఅమ్మ దగ్గరకిపోతా మీతోవస్తా అని ఆడిగాడుట నా అత్తవారిని తిట్టి పిల్లవాడిని తెచ్చారుట అదీ చుట్టాల ఔదార్యం.

ఇలటికొచ్చే శావుగా శశీ: నాడినిక్కడే వుండనీ, వాళ్ళడిగినా పంపకు చెల్లెని నాడిస్తాడు నాలుగేళ్ళ బిడ్డచేతపని చేయిస్తున్నారు. అన్నారు మరునాడు అంతావెళ్ళిపోయారు.

ఓపిక కూడగట్టుకుని యింటిపని అందుకున్నా. పిల్లవాడు చెల్లిపక్కనకూచుని ఆడిస్తుంటే చూసి సంతోషిస్తుండగా ఇరవై ఒకటో రోజు వచ్చింది.

మిషనరీ హాస్పటల్ వారు, నెలవెళ్ళేదాకా బిడ్డకు మందు పొట్లాలిస్తారు, యెనిమిదిన్నరకి వెళ్ళితెచ్చుకోటం పచ్చం వండుకుని పదిన్నరకి తినటం.

పురోహితుడు పిచ్చయ్యశాస్త్రి కార్యక్రమం మొదలెట్టాడు పొద్దున యేడున్నర అయింది ప్రొసీజరుకి కావాల్సిన సరంజామాతానే తెచ్చి అరేంజ్ చేశాడు పిల్లకు నీళ్ళుపోసితుడిచి తెచ్చా ఒళ్ళోవుంచుకోమన్నాడు పిల్లకు మొలకు పసుపుతాడు కట్టమని యిచ్చాడు కట్టాను. కొత్తచొక్కాతొడిగాను పూజమొదలైంది ఇలవేల్పు, వినాయకుడ, గ్లాసులలో నీరు తమలపాకులు, కలశపూజా మామిడాకులు.

శాస్త్రిగారే కానిచ్చారు పూజ

పేరు యేమనిపెడతావు తల్లీ! నేను సూచించనా? యెలాగంటే చూచే చోలా అశ్వనీ, నానీ పేవో భరణి అలాచదివి, జన్మనక్షత్రాన్ని బట్టి, వాసంతి, లలిత, చారుమతి అని పెట్టచ్చు అన్నాడు.

సరిగ్గా అప్పుడు మాబడదీదీ అంటే పెదక్క బాగాగుర్తు వచ్చి కళ్ళకు కట్టింది సినిమారీళ్లలాగా, గడిచిపోయినకాలం గుర్తువచ్చింది.

సరీగ్గా గ్రాయికం వచ్చేనాటికి, మాతండ్రివేపు వారు దాయాదులు మాకేమీ చెందకుండా చేశారు. బీడుభూమి చూపి, అదే మీనాన్నవంతు. నాన్నేమో న్యుమోనియావచ్చి మూడు రోజుల్లోపోయాడు తన వంతుయేమి వస్తుందో చెప్పలేదు, అవమానాలకీ, కష్టాలకీ రాటుదేలుతూ పిల్లల్ని పెంచుకొచ్చింది అమ్మ పిల్లలూ బాగా అందిరాలేదు. బాంక్‌క్లర్క్ శివరావుకట్నం తీసుకోను అనగానే నన్నిచ్చి పెళ్లితంతు గుళ్లో పూర్తిచేసింది,

పెద్దక్క నాకంటె బాగా పెద్దదే నేనుచివరి సంతానం తల్లికి తండ్రికి నాన్నే సంబంధం చూసి అక్కకు పెళ్లివేసి మొగుడిదగ్గరకి తోలేశాడు బావగారు డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌కోర్టులో హెడ్‌గుమాస్తా అక్కకు కాన్పులు దగ్గరై బలహీనమైంది నన్ను తీసికెళ్ళి చేతికింద ఆసరాగా పెట్టుకునేది ముద్దుచేస్తూనే పనీపాటా నేర్పింది. భోజనాలు పదకొండుగంటలకి ముగుస్తాయి.

శశీ! బంగారుతల్లీ! ఇట్లా వచ్చికాళ్లు పట్టమ్మా! కాళ్లు పీకుపోతున్నాయి అని పిలిచేది మంచం మీదుండెది బాగు చేస్తున్న బియ్యం చాట అవతలుంచిపోయి కాళ్లువట్టేదాన్ని

నావంకచూసినవ్వేది నువ్వు చెయ్యివెయ్యంగానే కాళ్ల తీపు తగ్గిపోయిందే శశీ! అనేది.

శుక్రవారం నాడు తర్వగానిద్రలేపి వస్తుకానిచ్చి తలంటుపోసేది. నెత్తిన సూనెపెడుతూ దీవించాలిట వేడినీళ్ళబిందె, సూనెసీసా, సున్నిపిండి పళ్లెం పుంచేది తువాలా, పుతికిన పుతికిన గుడ్డలు తాడు మీదేసేది కుర్చీపీట మీదకూచుని దీవనమొక లెట్టేది.

వేగిరం మంచి ముహూర్తాన పెళ్లి పెళ్లిపెకూతురవై సమర్త పెళ్లికూతురవై, సీమంతం పెళ్లికూతురవై కొడుకుల తల్లివై, కూతుళ్ల తల్లివై, లక్కలేని బంగారం పెటుకుని, లెక్క లేని ఐదవతనం గలిగి, నీయిల్లు వెయ్యిళ్ల మొదలై అలా దీవెంచాలి నూనెపెడ్తూ.

సరిగా గుర్తురాక పెద్దక్క వేగిరం సమర్త పెళ్లికూతురవై సీమంతం పెళ్లికూతురవై పెళ్లిపెళ్లికూతురవై అని బాగానవ్వేది. అయ్యో! మొదటే పెళ్లి పెళ్లికూతురవై అనాలే శశీ! నాన్న పోయాడు నీపెళ్లి యెవరు చేస్తారు? యెవరు తొందరపడతారు. అని కళ్లుతుడుచుకుని, రెండోసారి క్రమంతప్పకుండా దీవించేది

కాల్షియమ్ డెఫిషెన్సీ యేర్పడి యింకా బలహీనమై కారం తినగానే నోరుపొక్కేది. కారంమానేయాలి అన్నాడు డాక్టరు. అన్నీ అందిస్తూ దగ్గరేవుండి, కారం చల్లకముందు, కూరా పప్పు, పులుసూ వేరేతీసి తర్వాతకారం చల్లు కోమని. సగం వంట నేనేచేసే దాన్ని బడదీది! అగిన్నెల్లోవి నీవి! మంచి పోయి కారం పదార్థాలు వడ్డించుకుని తినకు అనే దాన్ని

కళ్లు తుడుచుకుంటూ నవ్వుతూ అనేది.

శశీ! అన్నీ గుర్తుంచుకుని, తల్లిలాగా ఆసరాగా వున్నావు నీఋణమెట్లా తీరుస్తానో. చూస్తూ చూస్తూ లేనివాడికీయివ్వ లేము నాలుగోసంబంధం వాడికి యిచ్చేయలేము. ఇటారా! అని కౌగలించుకుని ముద్దులు పెట్టేది.

యేడోసారి చూలింత అయింది పెద్దక్క నేనుదగ్గరేవున్నా పనిచేయనిచ్చేదాన్ని కాదు. మెల్లిగా వంటపూర్తిచేసి. పూజ

చేసేది. నైవేద్యం తర్వాతభోజనం బావగారు కోర్టుకి, పిల్లలు బడికి వెళ్లేవారు మంచంమీద వాలేది కాళ్లు పట్టటమైంది పోయి వవ్వులుబాగు చేసి డబ్బాల్లో పోస్తున్నా.

శశీ! నన్ను గన్న తల్లీ! డొక్కలో నెప్పి వచ్చింది రాచి పోమ్మా తగ్గటంలేదు గొంతమంట అమ్మా! శశీ! చచ్చి నీకడు పునపుడతా నీఋణం తీర్చుకుంటా రామ్మా! అనిజాలిగాపిలుపు

ఊయ్యాల్లో పిల్లగుడ్డలు మార్చి. పక్కమార్చి, చాటా డబ్బాలూ అవతలుంచివచ్చి, గ్లూకోజ్ కలిపితాగించా పెద్దక్క చేత అరచేతికి నేయిరాచుకుని డొక్కలమీద వీపుమీదా రాస్తే నెప్పి తగ్గి సంతోషించింది.

తగ్గింది శశీ! దొడ్డి నిండా గుడ్డలారేశాము తెచ్చావా? బావగారి గుడ్డలు బీరువాలో పుంచావా? అని నవ్వుతూ అడిగేది ఆ గుడ్డలన్నీ ఆరినై తెచ్చేశా. బావగారిని మడత పెట్టి బీరు వాలోపుంచా అనేదాన్ని.

పో. రాజుకి అక్షరాలు దిద్దిబెట్టు నాలుగో యేడునిండు తున్నది. బడికిపంపాలి నీకు బాగా మాలిమి నీతో కూడా కూడా తిరుగుతాడు. నువ్వు చదువు చెపితే తర్వగా వస్తుంది.

అలాగడిచినై రోజులు రంగవల్లి నేర్పింది ఇల్లు వళ్లూ, తలా, గుడ్డలూ, శుభ్రంగా వుంచుకోటం, పొదుపుగా వాడు కోటం నేర్పింది.

అటువంటి అక్కా, బావా బదిలీ అయి దూరానికి వెళ్లారు వాళ్ళిల్లు రిపేర్లు చేయించి అద్దెకివ్వమంటే అమ్మతోపాటు నేనూ వాళ్లింటో వుండిపోయాను నాబడదీదీ దీవన నిజమైంది చదువు పూర్తి చేస్తుండగా శోభనంపెళ్లికూతురై సీమంతం పెళ్లికూతుర్ని అయినా. పెద్దరభస జరిగింది. చిన్న సైజుయుద్ధం జరిగింది. పెళ్లికొడుకు పేరు పూర్ణానందం తన తండ్రిబాగా కట్నం గుంజి తన అన్నకి నల్లగా కాకిలాగా వున్న పిల్లని నిశ్చయించి పెళ్లి చేశాడని, తనకీ అలాగే జరగబోతున్నదనీ తెలిసి, తండ్రి నరసింహమూర్తికి తెలియకుండా. యిద్దరు రాడికల్ ఫ్రెండ్స్ సాక్షులుగా, దండలు మార్చుకునే పెళ్లిలాటిది ఓపాడుబడిన దేవాలయంలో జాతిదేవునియెదుట పెళ్లాడాడునన్ను అయిద్దరు మిత్రులూ పెళ్లి పెద్దలు ఆ పెళ్లిచెల్లదని తండ్రి నరసింహావతార మెత్తాడు కాని హిరణ్యకశిపుడు లేడీ సినిమాలో అప్పుడు మేము అక్క యింట్లో వున్నాము.

యెనిమిదవ కాన్పుకాకుండానే అపరేషన్ జరిగిపోయింది బడదీదీ బావగారుతాను చెప్పిన డబ్బుకే అద్దెకివ్వాలన్నాడు. అంత అద్దెయిచ్చేవారు రాలేదు,

అపుడూ పూర్ణానందం అరెస్టయి కస్టడీలోవున్నాడు బాంక్ డబ్బు నలభై వేలు పోయింది, నెల నెల కొంత అద్దెచెల్లిస్తూ, అక్క పిల్లల చదువు పూర్తికావాలని ఉన్నాము. చివరి వసి వాడు బావ దగ్గరున్నాడు.

బిర్లోషినని పూర్ణానందం తనలాయర్ ఫ్రెండ్ సాయంతో ఋజువు చేయించుకుని విడుదలై వచ్చాడు. మూడేళ్లుగడిచినై నాలుగోయేడు గడుస్తున్నది, బడదీదీ యింట్లోనే వున్నాము బావేమనుకున్నాడో పూర్తి అద్దె అడగలేదు పిల్లల్ని సాకుతున్నార్లే అని సరిపెట్టుకూన్నాడేమో. ఉండుండి కోపమొస్తుంది చెప్పుడు మాటలు వింటాడేమో పిల్లల్ని తీసికెళ్లి తన ఆత్మీయుల వద్దవుంచి, యిల్లుఖాళీచేసి, అద్దెకిచ్చి పోండి, అన్నాడు పిల్లలు చేసేకంప్లెయింట్స్ వినలేక మళ్లా తెచ్చి మదగ్గరే వదిలాడు బావగారు.

బడదీదీ గుర్తొచ్చేది పరికిణీ చొక్కా కుట్టించి కడుపునిండా అన్నంబెట్టేది. సరిగా కడుపునిండా తినటంలేదని గమనించి.

యెదిగే యీడు శశీ, కడుపునిండా అన్నంతినకపోతే వేడిచేస్తుంది. గిడసబారిపోతావు పెళ్లీడొచ్చేస్తున్నాదా మిస మిసలాడుతూ, బారెడు జడతో అందంగా కనపడాలి, కట్నమెలాగో యివ్వలేము పెళ్లికూతురన్నా బావుండద్దూ. బావగారేమన్నా అంటే వినవుడనట్టుండాలి. మరదలువిగదూ. పరపానికేమైనా అంటే అననీ. ఇక్కడే వుండబోవుగా. నువ్వు పెళ్లి అయివెళ్ళిపోతే, నీవల్లె తల్లిలాగా నన్నెవరు మూస్తారు, అమ్మ అవసరాని కందదై పాయె గొప్పవ్యవహర్త అయిపాయె. ఇంకా పిల్లలున్నారు వారి సంగతీ చూచుకోవాలామె. కడుపు నిండా తినమ్మా చిక్కిపోతున్నావు, నాతోపాటేనిద్రలేచి, నేను నిద్రపోయాక నిద్రకు పడుతున్నావు, బంగారుతల్లీ. అన్నం తినాలి అని బుజ్జగించి దగ్గరుండి నేయివేస్తూ అన్నం తినిపించేది,

ఋణం తీరివెళ్ళిపోయింది. పాడుచదువుకన్న బడదీదినే కనిపెట్టివుంటే బతికేదేమో.

పురోహితుడు పిచ్చయ్యశాస్త్రి రెండోసారి అడిగాడు.

'చెప్పమ్మా! యేం పేరు పెడతావు?

చచ్చినీకడుపున పుడతానే శశీ! రా మ్మా! కాళ్ల మీద రాచిపో. అనే పెద్దక్క పిలుపు వినవచ్చింది.

యేమో పుట్టిందేమో!

బడదీదీ అని పెడతానండీ శాస్త్రిగారూ! 'అన్నా

శాస్త్రిగారెందుకో నవ్వుతూ తలూపాడు.

చిన్నపళ్లెంలో తెల్లనిబియ్యం పోసి పరిచి, తన వేలి వుంగరం తీసి అందించాడు, పళ్లేం, రోజుల బిడ్డమీద ఆనించాడు

రాయమ్మా! చిన్న అక్షరాలు చక్కగ్రా వాయి. అన్నాడు.

•)•(•

కథా నిలయం
5244
శ్రీకాకుళం